జనగామ
గురువారం 13 ఫిబ్రవరి 2025
THURSDAY, FEBRUARY 13, 2025



జనగామలో రిలే నిరాహార దీక్షలు చేస్తున్న సీపీఎం నాయకులు

బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయాలి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 12 : జనగామ పట్టణంలోని బాణాపురం వద్ద కొత్తగా నిర్మిస్తున్న హైవే బైపాస్ రోడ్డుపై అండర్ పాస్ ఏర్పాటు చేయాలంటూ సీపీఎం ఆధ్వర్యంలో చేపట్టిన రిలే నిరాహార దీక్షలు 20 రోజులకు చేరాయి. బుధవారం మహిళా విభాగం జిల్లా నాయకురాలు అన్నపూర్ణ దీక్షలను ప్రారంభించారు. ఆమె మాట్లాడుతూ బాణాపురం వద్ద అండర్ పాస్ ఏర్పాటు చేయకుంటే ఈ ప్రాంత ప్రజలతో పాటు ఈ మార్గంలో ఇతర గ్రామాలకు వెళ్లే ప్రజలందరూ రోడ్డు ప్రమాదాలకు గురయ్యే అవకాశం ఉందన్నారు. జిల్లా కలెక్టర్ వెంటనే స్పందించి అక్కడ అండర్ పాస్ నిర్మాణం జరిగేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేకుంటే ప్రజలందరితో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బూడిద అంజమ్మ, సోమేశ్, సైలాశ్, శివ చరణ్, యాకలక్ష్మి, నవమణి, హేమలత, శోభ, అండాలు, సుమన్, నర్సయ్య, చిన్న, యేసు తదితరులు పాల్గొన్నారు.

నేడు రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం

బచ్చన్నపేట, ఫిబ్రవరి 12: ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలకు త్వరలో ఎన్నికలు నిర్వహించనున్న నేపథ్యంలో గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో గురువారం మధ్యాహ్నం 3 గంటలకు స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహిస్తున్నట్లు ఎంపీడీవో మల్లికార్జున్ తెలిపారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. గ్రామాల్లో పోలింగ్ కేంద్రాల ఏర్పాటుపై చర్చిస్తామన్నారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రజాప్రతినిధులు సమావేశానికి హాజరు కావాలని ఆయన కోరారు

దేవరుప్పులలో మాట్లాడుతున్న ఎస్సై సృజన్‌కుమార్

రోడ్డు ప్రమాదాల నివారణకు సహకరించాలి

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీస్‌శాఖ అనేక చర్యలు తీసుకుంటున్నా, పౌరుల బాధ్యతారాహిత్యం వల్ల ప్రమాదాల శాతం తగ్గడం లేదని ఎస్సై సృజన్‌కుమార్ అన్నారు. మండల కేంద్రంలో బుధవారం వివిధ గ్రామాల ప్రజలతో సమావేశం నిర్వహించారు. ఎస్సై మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాలను నివారించడంలో ప్రజల సహకారం అవసరమని, అదే సమయంలో ప్రతి వాహన చోదకుడికి రోడ్డు నిబంధనలు తెలిసి ఉండాలన్నారు. జాతీయ రహదారిపై ప్రమాద హెచ్చరికల బోర్డులను పోలీసు శాఖ ఏర్పాటు చేస్తుందన్నారు. రోడ్డు ప్రమాదాల నివారణ ప్రతి పౌరుడి బాధ్యతని, దీనిని విధి పాటిద్దామని ఎస్సై సృజన్‌కుమార్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై శ్రీనివాస్, కానిస్టేబుల్స్ మసూద్, యాకూబ్, సమత పాల్గొన్నారు

మూడు రోజులుగా ఇంటిముందే మృతదేహం

ఆస్తి తగాదాలతో నిలిచిన అంత్యక్రియలు

యాదగిరి (ఫైల్)

కొడకండ్ల, ఫిబ్రవరి 12 : ఆస్తి తగదాలతో కుటుంబ పెద్ద మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించకుండా పార్థివదేహాన్ని మూడు రోజులుగా అలాగే ఉంచిన ఘటన మండలంలోని ఏడునూతులలో బుధవారం వెలుగు చూసింది. వివరాల్లోకి వెళ్తే.. ఏడునూతుల గ్రామానికి చెందిన ఎలికట్టే యాదగిరి (62) కొద్ది రోజులుగా అనారోగ్యంతో ఉండగా కుటుంబ సభ్యులు బాధితుడిని హైదరాబాద్‌లోని ఆసుపత్రికి తరలించారు. ఈ నెల 9న యాదగిరి మరణించగా, అదే రోజు రాత్రి శవాన్ని ఏడునూతులలోని నివాసానికి తీసుకొచ్చారు. అయితే కుటుంబ సభ్యులు ఆస్తి తగాదాలతో దహన సంస్కారాలు చేయకుండా పెద్ద కుమారుడు అడ్డుపడ్డాడు. ఆస్తిలో తన వాటా కేటాయించాకే దహనసంస్కారాలు చేస్తానని భీష్మించాడు. దీంతో మూడు రోజులుగా ఇంటి వద్దనే ఫ్రిజర్‌లో యాదగిరి మృతదేహాన్ని ఉంచడం చర్చనీయాంశమైంది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

సెప్టిక్ ట్యాంక్ క్లినర్

★ సెప్టిక్ ట్యాంక్ క్లినర్ నూతన సాంకేతిక పరిజ్ఞానంతో గల్ఫర్ మిషన్ ద్వారా సెప్టిక్ ట్యాంక్ క్లీన్ చేయబడును. డి.ఎస్. రావు. Cont: 9849145043, 9866584455.
NTW-326545

WANTED

★ Wanted PRO's / Agents for MBBS, B.Tech Abroad Admissions. Contact Immediately Cell: 8121554649
NTW-326594

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

GOLD FINANCE

★మీ బంగారం మణప్పురం, ముత్తూట్, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. 9160077916. స్పాట్ క్యాష్.
NT-337308

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ ప్రకటన కేవలం 200/- మాత్రమే
4 లైన్ల బ్లాక్ అండ్ వైట్ 4 ప్రకటనలకు కేవలం 600/- మాత్రమే
ప్రతి అదనపు లైన్‌కు 50/- మాత్రమే
ప్రకటనల విభాగం : 9182777552

HANAMKONDA 9182777563 9182777961
WARANAGAL 9182777556
JAYASHANKAR BHUPALPALLY - 9182777135
MULUGU - 9182777135
MAHABUBABAD - 9182777557
JANGAON - 9182777565

దేవరుప్పులలో మాట్లాడుతున్న జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి

లింగాలఘనపురంలో బీఆర్ఎస్ క్యాలెండర్‌ను ఆవిష్కరిస్తున్న నాయకులు

స్థానిక సంస్థల ఎన్నికలకు సమాయత్తం కావాలి

బీఆర్ఎస్ గ్రామ ఇన్‌చార్జిల సమావేశంలో జిల్లా నాయకుడు సుందరరామిరెడ్డి

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: స్థానిక సంస్థల ఎన్నికలు సమీపించిన నేపథ్యంలో బీఆర్ఎస్ శ్రేణులు సమాయత్తం కావాలని ఆ పార్టీ జిల్లా నాయకుడు పల్లా సుందరరాంరెడ్డి పిలుపునిచ్చారు. మండల కేంద్రంలోని బీఆర్ఎస్ కార్యాలయంలో బుధవారం పార్టీ మండల అధ్యక్షుడు తీగల దయాకర్ నేతృత్వంలో గ్రామ ఇన్‌చార్జిలతో సమావేశం నిర్వహించారు. సుందరరాంరెడ్డి మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం నెరవేర్చడం లేదన్నారు. దీంతో ప్రజలు కాంగ్రెస్ పార్టీపై ఆగ్రహంతో ఉన్నారని తెలిపారు. బీఆర్ఎస్ పాలనలో గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను వివరించాలని ఆయన సూచించారు. ఈ నెల 14న స్థానిక అక్షర గార్డెన్‌లో నిర్వహించే ఎన్నికల సన్నాహక సమావేశానికి మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ముఖ్యఅతిథిగా హాజరై దిశానిర్దేశం చేస్తారని వివరించారు. ఒక్కో ఎంపీటీసీ స్థానం పరిధిలో సమావేశాలు ఉంటాయని, మాజీ ఎంపీటీసీలు, సర్పంచ్‌లు, మాజీ ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలు హాజరుకావాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ ధరావత్ రాంసింగ్, ప్రధాన కార్యదర్శి చింత రవి, మండల నాయకులు బస్వ మల్లేశ్, ఈదునూరి నర్సింహారెడ్డి, కారుపోతుల భిక్షపతి, కొల్లూరు సోమయ్య, జోగు సోమనర్సయ్య, పాలకుర్తి నియోజకవర్గ యూత్ ఇన్‌చార్జి గడ్డం రాజు, కొత్త జలేందర్‌రెడ్డి, మలిపెద్ది శ్రీనివాస్‌రెడ్డి, మైదం జోగేశ్వర్ కుతాటి నర్సింహులు, హనుమంతు, జేరిపోతుల సాయలు, బస్వ వెంకన్న, గండిపల్లి యాకన్న, అనంతోజు కృష్ణమూర్తి, తీగల సత్తయ్య, గోలి ఉప్పల్‌రెడ్డి,చింత యాదగిరి, ఆ గేశం, చింత సోమయ్య, మహేశ్, రాజన్న పాల్గొన్నారు.

మోసాల కాంగ్రెస్‌కు గుణపాఠం తప్పదు

లింగాలఘనపురం : కాంగ్రెస్ పార్టీలను మోసాలను గమనిస్తున్న ప్రజలు స్థానిక సంస్థల ఎన్నికల్లో గుణపాఠం చెబుతారని బీఆర్ఎస్ మండల కన్వీనర్ బస్వగాని శ్రీనివాస్‌గౌడ్ అన్నారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ డెయిరీ, క్యాలెండర్‌ను నాయకులు ఆవిష్కరించారు. శ్రీనివాస్‌గౌడ్ మాట్లాడుతూ రైతుబంధు, రుణమాఫీ లపై ప్రభుత్వం మాట తప్పిందన్నారు. సన్నవడ్లకు ఇస్తానన్న బోనస్ డబ్బులను నేటికీ రైతుల అకౌంట్లలో జమ చేయలేదన్నారు. స్టేషన్‌ఘన్‌పూర్ నియోజకవర్గంలో ఉప ఎన్నిక తప్పదని, తాటికొండ రాజయ్య మళ్లీ ఎమ్మెల్యేగా గెలుస్తారని స్పష్టం చేశారు. బీఆర్ఎస్ మండల మాజీ అధ్యక్షుడు ఏదునూరి వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ చౌదరపెల్లి శేఖర్, నాయకులు మబ్బు కరుణాకర్, సోమిరెడ్డి, కేమిడి యాదగిరి, గట్టగల్ల శ్రీహరి, విష్ణు , గూటం రవి తదితరులు పాల్గొన్నారు.

అవార్డులతో లయన్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు

లయన్స్ క్లబ్‌కు 11 అవార్డులు

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 12 : సేవలకుగాను స్టేషన్ ఘన్‌పూర్ లయన్స్‌కు 11 అవార్డులు లభించాయని లయన్స్ క్లబ్ అధ్యక్షుడు అంబటి కిషన్ రాజు, కార్యదర్శి నాయిని విజయ్ తెలిపారు. బుధవారం వారు విలేకరులతో మాట్లాడారు. జనగామలో జరిగిన రీజియన్ సమావేశంలో 12 క్లబ్‌లు పాల్గొనగా, స్టేషన్ ఘన్‌పూర్‌కు పలు రంగాల్లో అవార్డులు వచ్చినట్లు వారు తెలిపారు. ఈ సమావేశంలో కోశాధికారి వెంకటేశ్వర్లు, మధు, గుండేటి సంపత్, వీటి శ్రీనివాస్ పాల్గొన్నారు.

చాకలి ఐలమ్మ పోరాటం యువతకు ఆదర్శనీయం

విగ్రహావిష్కరణలో నాయకులు

చాకలి ఐలమ్మ విగ్రహావిష్కరణలో వివిధ పార్టీల నాయకులు

జనగామ రూరల్, ఫిబ్రవరి 12 : భూస్వాములు, పెత్తందార్లకు వ్యతిరేకంగా పోరాటం నిర్వహించి పేదలకు భూములు పంచిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధురాలు, వీరవనిత చాకలి ఐలమ్మను యువత ఆదర్శంగా తీసుకోవాలని వివిధ పార్టీల నాయకులు పిలుపునిచ్చారు. బుధవారం మండలంలోని పెద్దపహాడ్‌లో ఏర్పాటు చేసిన వీరవనిత చాకలి ఐలమ్మ విగ్రహాన్ని మాజీ ఎమ్మెల్యే సీహెచ్ రాజారెడ్డి, రజక వృత్తిదారుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పైళ్ల ఆశయ్య, సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్లు బాల్దె సిద్ధిలింగం, గాడిపల్లి ప్రేమలతారెడ్డి ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఐలమ్మ పోరాట ఫలితంగానే వేలాది ఎకరాలను పేదలకు పంచారని తెలిపారు. రజకవృత్తిదారుల సంఘం నాయకులు మాట్లాడుతూ ఐలమ్మ విగ్రహాన్ని అందించిన జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ మేకల కళింగరాజు, రైతుబంధు సమితి మండల మాజీ కోఆర్డినేటర్ బూరెడ్డి ప్రమోద్ రెడ్డి, బీఆర్ఎస్ మండల కార్యదర్శి ఎడ్ల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ గుండా శ్రీలతాశ్రీధర్ రెడ్డి, శాఖ అధ్యక్షుడు గుండ్లపల్లి రవి, సీపీఎం మండల కార్యదర్శి బోడ నరేందర్, ఉపేందర్, సాంబరాజు దుర్గాప్రసాద్, ఎల్లయ్య పాల్గొన్నారు.

స్కాలర్‌షిప్స్ విడుదల చేయాలని విద్యార్థుల నిరసన

గాంధీ విగ్రహం వద్ద భిక్షాటన చేస్తున్న విద్యార్థులు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 12 : పెండింగ్ స్కాలర్‌షిప్స్ వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేస్తూ బుధవారం జిల్లా కేంద్రంలోని మహాత్మాగాంధీ విగ్రహం వద్ద వందేమాతరం స్టూడెంట్ ఫెడరేషన్ (వీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో విద్యార్థులు భిక్షాటన చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా నల్ల రిబ్బన్లను, చేతులకు సంకెళ్లుగా కట్టుకొని వినూత్న రీతిలో ఆందోళన నిర్వహించారు. ఈ సందర్భంగా వీఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు మంగళంపల్లి రాజు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 14 నెలలు గడుస్తున్నా విద్యార్థులకు పెండింగ్ స్కాలర్‌షిప్స్ నేటికీ విడుదల చేయలేదన్నారు. విద్యార్థి డిక్లరేషన్ పేరిట అనేక హామీలిచ్చి ఏ ఒక్క పథకం కూడా అమలు చేయలేదని విమర్శించారు. ఇప్పటికైనా స్కాలర్‌షిప్‌లు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు నల్ల రాహుల్, పట్టణ అధ్యక్షుడు ఎండీ ఇమ్రాన్, ప్రవీణ్, చిన్న, రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం : ఎంపీడీవో

తరిగొప్పుల, ఫిబ్రవరి 12: పౌష్టికాహారంతోనే సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి అన్నారు. ఐకేపీ ఆధ్వర్యంలో వీవోఏలు, వీవోవోబీ, హెల్త్ సబ్ కమిటీ సభ్యులకు బుధవారం మండల కేంద్రంలో పౌష్టికాహారం, ఆరోగ్యం, పరిశుభ్రతపై మహిళలకు అవగాహన కల్పించారు. మారుతున్న కాలానికి అనుగుణంగా పౌష్టికాహారం తీసుకోవాలని, ఆకుకూరలు, పప్పులు ఎక్కువగా వినియోగించాలన్నారు. సబ్బుతో చేతులను శుభ్రం చేసుకున్నాకే భోజనం చేయాలన్నారు. వాతావరణ సీజన్లకు అనుగుణంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీసీ రాములు, ఏఎన్ఎం వసంత పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్‌లో ఇద్దరికి ఒకరోజు జైలు

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 12 : డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడిన ఇద్దరు నిందితులకు జనగామ సెకండ్ క్లాస్ మెజిస్ట్రేట్ డీ వెంకట్రాంనర్సయ్య ఒక రోజు జైలు శిక్షతో పాటు రూ.500 జరిమానా విధించారు. దీనికి సంబంధించిన వివరాలను జనగామ అర్బన్ సీఐ పీ దామోదర్‌రెడ్డి బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇటీవల జనగామలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసులకు వడ్లకొండకు చెందిన బొల్లం శ్రీకాంత్, నక్కవానిగూడెంకు చెందిన గోదాల లోకేశ్ మద్యం తాగి పట్టుబడడంతో కోర్టులో హాజరుపర్చారు. మెజిస్ట్రేట్ వెంకట్రాంనర్సయ్య విచారణ జరిపి నిందితులిద్దరికీ ఒకరోజు జైలు శిక్ష విధించినట్లు సీఐ దామోదర్‌రెడ్డి పేర్కొన్నారు.

విద్యార్థుల్లోని సృజనాత్మకతను వెలికితీసేందుకు పోటీలు

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎంఈవో

రఘునాథపల్లి, ఫిబ్రవరి 12: విద్యార్థులో దాగి ఉన్న ప్రతిభను గుర్తించేందుకే పోటీ పరీక్షలు నిర్వహిస్తున్నట్లు మండల విద్యాశాఖ అధికారి రఘునందన్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో మంగళవారం విద్యార్థులకు ప్రజ్ఞోత్సవ పోటీలు నిర్వహించారు. కాంప్లెక్స్ హెచ్ఎంలు ఉపేంద్రం, భారత రవీందర్, ఆనంద్ కుమార్, నర్సింహులు ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో రఘునందన్‌రెడ్డి మాట్లాడారు. ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు పోటీ పరీక్షలు ఎంతగానో దోహద పడుతాయన్నారు. మండల స్థాయిలో జూనియర్స్, సీనియర్స్ విభాగాల్లో వ్యాసరచన, చిత్రలేఖనం, పాటలతోపాటు పలు అంశాలపై పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌పీ సురేశ్, వెంటేశ్వర్‌రావు, రాజు, జయపాల్‌రెడ్డి, ప్రాథమిక పాఠశాల హెచ్ఎంలు, ఉపాధ్యాయులు, ఎంఆర్‌సీ సిబ్బంది స మ్మయ్య, రమాదేవి, మల్లికార్జున్, కనకయ్య, రమేశ్, జ్యోతి, శ్రీనివాస్ పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులు 10 జీపీఏ సాధించేలా బోధన అందించాలి

ఉపాధ్యాయులకు సూచనలిస్తున్న డీఈవో రమేశ్

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 12 : పదవ తరగతి పరీక్షల్లో ఉత్తీర్ణులవడంతోపాటు ప్రతి విద్యార్థి 10 జీపీఏ సాధించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని డీఈవో రమేశ్ సూచించారు. బుధవారం మండలంలోని శివునిపల్లి స్కూల్ కాంప్లెక్స్‌లో స్టేషన్‌ఘన్‌పూర్, చిల్పూరు, జఫర్‌గఢ్ మండలాల స్కూల్ అసిస్టెంట్ల కాంప్లెక్స్ సమావేశానికి డీఈవో హాజరయ్యారు. రమేశ్ మాట్లాడుతూ గణితం, ఫిజిక్స్ సముద్రమైతే, సాంఘిక శాస్త్రం మహా సముద్రం లాంటిదన్నారు. సాంఘిక శాస్త్రం ద్వారానే విద్యార్థుల్లో సామాజిక జ్ఞానం పెంపొందుతుందన్నారు. వార్షిక పరీక్షల్లో మంచి మార్కులు వచ్చేలా బోధించాలన్నారు. ఈ సమావేశంలో ఏఎంవో శ్రీనివాస్, హెచ్ఎంలు కుసుమ రమేశ్, ఎం సంపత్, ఆర్పీలు కృష్ణవేణి, వెంకటేశ్వర్లు, ఉపాధ్యాయులు దేవేందర్‌రెడ్డి, ప్రవీణ్‌కుమార్, శ్రీనాథ్, శ్రీకాంత్, రజని తదితరులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న ఇంటర్ ప్రాక్టికల్స్

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 12 : జిల్లాలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదివే జనరల్, ఒకేషనల్ విభాగం విద్యార్థులకు ప్రాక్టికల్ పరీక్షలు బుధవారం సజావుగా కొనసాగినట్లు డీఐఈవో జితేందర్‌రెడ్డి తెలిపారు. పదో రోజు జిల్లాలోని పలు పరీక్ష కేంద్రాల్లో ఉదయం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 50 మందికిగాను 50 మంది హాజరైనట్లు పేర్కొన్నారు. అదేవిధంగా మధ్యాహ్నం జరిగిన ప్రాక్టికల్స్‌కు జనరల్ అండ్ ఒకేషనల్ విభాగం విద్యార్థులు మొత్తం 142 మందికిగాను 136 మంది హాజరుకాగా, ఆరుగురు విద్యార్థులు గైర్హాజర్ అయినట్లు తెలిపారు.

ప్రభుత్వ అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే చట్ట ప్రకారం చర్యలు

మండెలగూడెం, ఆకేరు వాగుల్లో కందకాలను తీయిస్తున్న ఎస్సైలు నరేశ్‌యాదవ్, రామ్‌చరణ్

రఘునాథపల్లి,ఫిబ్రవరి 12: నిబంధనలకు విరుద్ధంగా వాగుల నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తే చట్టపరంగా చర్యలు తీసుకుంటామని ఎస్సై నరేశ్‌యాదవ్ హెచ్చరించారు. వరంగల్ సీపీ అంబర్ కిషోర్ ఝా ఆదేశాల మేరకు బుధవారం మండలంలోని మండెలగూడెం, కొత్తగూడెం, ఖిలాషాపురం వాగుల నుంచి ఇసుక తరలించకుండా వాగుల వద్దకు ట్రాక్టర్లు వెళ్లకుండా జేసీబీలో కందకాలను తీయించారు. ఎస్సై మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు నిర్మించే వారికి గ్రామాల్లోనే ఇసుక అందుబాటులో ఉంచేలా చర్యలు తీసుకుందని తెలిపారు. ఇసుకను తరలించకుండా ముందస్తుగా వాగుల చుట్టూ కందకాలను తీయిస్తున్నట్లు ఆయన తెలిపారు.

జఫర్‌గఢ్‌లో..

జఫర్‌గఢ్ : మండలంలోని ఆకేరు వాగు పరివాహక ప్రాంతంలో ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్సై రామ్‌చరణ్ హెచ్చరించారు. బుధవారం కూనూరు ఆకేరు వాగులో ఇసుక రవాణాను అడ్డుకునేందుకు జేసీబీతో వాగులో కందకాలను తవ్వించారు. ఎస్సై మాట్లాడుతూ మండలంలోని ఉప్పుగల్లు, కూనూరు, కోనాయిచలం, తిరుగు గ్రామాల పరిధిలోని ఆకేరు వాగు నుంచి ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రభుత్వ అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తే వాహనాన్ని సీజ్ చేయడంతో పాటు యజమానులు, డ్రైవర్లపై కేసుల నమోదు చేస్తామన్నారు. ఇసుక రవాణాతో భూగర్భజలాలు అడగంటి బోరు బావులు ఎండిపోతున్నాయని ఆయన వివరించారు.

సుధాకర్‌ను ఓదార్చుతున్న మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

మృతుల కుటుంబాలకు ఎర్రబెల్లి పరామర్శ

దేవరుప్పుల, ఫిబ్రవరి 12: మండలంలోని పలు గ్రామాల్లో ఇటీవల వేర్వేరు కారణాలతో మృతి చెందిన వారి కుటుంబాలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు బుధవారం పరామర్శించారు. చినమడూరులో బీఆర్ఎస్ కార్యకర్త గండి అబ్బసాయిలు అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులతో మాట్లాడారు. అప్పిరెడ్డిపల్లి మాజీ సర్పంచ్ పులిగిల్ల సుధాకర్ తండ్రి ఐలయ్య బుధవారం అనారోగ్యంతో మృతి చెందగా ఎర్రబెల్లి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఆయన వెంట బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు తీగల దయాకర్, నాయకులు పల్లా సుందరరాంరెడ్డి, బస్వ మల్లేశ్, చింత రవి, కోల్లూరు సోమయ్య, మైదం జోగేశ్వర్, వంగ అర్జున్, గొడుగు మల్లికార్జున్, మేడ సోమనర్సయ్య, మాచర్ల బాబు, గోపాల్‌దాస్ మల్లేశ్, బాషిపాక సోమయ్య, జనగామ సంతోష్ ఉన్నారు.

రైల్వే కార్మికుల సమస్యలపై పోరాటం

స్టేషన్ ఘన్‌పూర్, ఫిబ్రవరి 12 : రైల్వే కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 18న చేపట్టే చలో రైల్ నిలయం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మజ్దూరు యూనియన్ కాజీపేట్ ఇంజినీరింగ్ బ్రాంచి సెక్రటరీ ఇల్లందుల రాజేందర్ కోరారు. ఈ మేరకు బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. సమస్యల పరిష్కారం కోసం శంకర్‌రావు ఆధ్వర్యంలో సామూహిక నిరాహార దీక్ష చేపడుతామని, దీనికి కార్మికులందరూ హాజరుకావాలని ఆయన కోరారు. బ్రిటిష్ కాలం నాటి మాన్యూవల్‌తో అన్ని డిపార్ట్‌మెంట్లలో రైల్వే కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని రాజేందర్ పేర్కొన్నారు. అన్ని శాఖల్లో ఎనిమిది గంటల విధానం ఉండాలని, నైట్ డ్యూటీ అలవెన్స్‌లు సకాలంలో చెల్లించాలని ఆయన డిమాండ్ చేశారు. కార్మికుల హక్కుల కోసం, సమస్యల పరిష్కారానికి మజ్దూర్ యూనియన్ పోరాటం చేస్తుందన్నారు.

ఆత్మ విశ్వాసమే విజయానికి తొలిమెట్టు

విద్యా సదస్సులో మాట్లాడుతున్న మోటివేషనల్ స్పీకర్ కోటిరెడ్డి

జనగామ చౌరస్తా, ఫిబ్రవరి 12 : 'ఆత్మ విశ్వాసమే అందరి విజయానికి తొలిమెట్టు' అని లయన్స్ ఇంటర్నేషనల్ పూర్వ జిల్లా గవర్నర్ అన్నపరెడ్డి కోటిరెడ్డి అన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో 9, 10వ తరగతి చదువుతున్న విద్యార్థులకు విద్యా సదస్సు నిర్వహించారు. కోటిరెడ్డి మాట్లాడుతూ సెల్‌ఫోన్ చాటింగ్, సినిమాలు చూడడం, క్రికెట్ ఆడడం, టీవీకి అలవాటుకావడం వంటి వాటికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. డిజైర్, డిసిప్లిన్, డైరెక్షన్, డిటర్మినేషన్, డెడికేషన్ కలిగి ఉంటే లక్ష్యాలను సాధించవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ స్వర్ణోత్సవ అధ్యక్షుడు వై సంజీవరెడ్డి, డాక్టర్ డీ లవ కుమార్‌రెడ్డి, భాస్కర్‌రెడ్డి, రవిందర్‌రెడ్డి, రఘు, జయహరి, కృష్ణజీవన్ బజాజ్, శ్రీరాం శ్రీనివాస్, నర్సయ్య, యాదగిరి, డాక్టర్ పీ నాగేశ్వరరావు, డాక్టర్ రంజిత్ కుమార్, రవిందర్‌రెడ్డి, చంద్రగిరి ప్రసాద్, ప్రభాకర్‌రావు, ఉపేందర్‌రెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, వెంకట నారాయణ, కృష్ణారెడ్డి, ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నానికి పాల్పడిన ఇద్దరికి మూడేళ్ల జైలు

లింగాలఘనపురం, ఫిబ్రవరి 12 : హత్యాయత్నానికి పాల్పడిన నిందితులు ఇద్దరికి జనగామ కోర్టు మూడేళ్ల జైలు శిక్షతోపాటు రూ.5 వేల చొప్పున జరిమానా విధిస్తూ తీర్పు వెలువరించింది. ఎస్సై బండి శ్రావణ్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం .. దేవరుప్పుల మండలం రామచంద్రగూడేనికి చెందిన కైరిక ఆంజనేయులుకు ఇదే గ్రామానికి చెందిన కైరిక భాస్కర్, కైరిక నాగన్న చిట్టి డబ్బులు బాకీ పడ్డారు. ఈ విషయంలో వీరు తరచూ గొడవ పడేవారు. ఆంజనేయులును హతమార్చాలని భావించిన భాస్కర్, నాగన్న పథకం రచించారు. ఈ క్రమంలో 2019 సెప్టెంబర్ 27వ తేదీన జనగామ నుంచి రామచంద్రగూడేనికి ఆంజనేయులు బైక్‌పై వస్తుండగా, వెనుక నుంచి కారులో వచ్చిన భాస్కర్, నాగన్న క